క్లుప్తంగా

రణభేరిని విజయవంతం చేయాలి



రణభేరి బైక్ జాత పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

నరసన్నపేట: ఆర్థిక, విద్యా రంగ సమస్యలపై యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి 19వ తేదీ మధ్య నిర్వహించనున్న రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి అన్నారు. రణబేరి క్యాంపైన్‌లో భాగంగా మండలంలోని తామరాపల్లిలో రణబేరి పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. పలాసలో రణభేరి (బైక్ జాతా) ప్రారంభిస్తామన్నారు. నందిగాం, టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నరసన్నపేట మీదుగా శ్రీకాకుళం సాయంత్రం చేరుకొని ముగిస్తామన్నారు. యూటీఎఫ్ ప్రతినిధులు కోరాడ వైకుంఠరావు, టి.సుధీర్, పి.కృష్ణారావు, యు.రామారావు, ఆర్.దమయంతి, ఎస్.అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్ ప్రకటించాలి



మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రమణ

ఆమదాలవలస: ఎన్నికల ముందు ఉద్యోగులకు వేతన సవరణలో అన్ని హక్కులను సకాలంలో అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగులను పూర్తిగా విస్మరించడం కూటమి ప్రభుత్వానికి తగదని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ విమర్శించారు. మంగళవారం మండలంలోని కొర్లకోట, చీమలవలస, వెదుళ్లవలస, కొత్తవలస, నిమ్మతొర్లవాడ, తొగరాం, దూసి పాఠశాలల్లో సమస్యల సేకరణ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. 11వ పీఆర్సీ గడువు ముగిసి మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టినా కనీసం ఐఆర్ ప్రకటించలేదని, 12వ పీఆర్సీ నియామకం గురించి ఎటువంటి ప్రకటన లేదన్నారు. దసరా కానుకగా ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రమేష్ కుమార్, ఎస్.రామచంద్ర, హెచ్ఎం జి.ఉమారాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు సక్రమంగా అందించాలి

సరుబుజ్జిలి: రైతు సేవా కేంద్రాలకు వచ్చిన ఎరువులు ప్రతీ రైతుకు సక్రమంగా పంపిణీ జరిగేలా సచివాలయ సిబ్బంది బాధ్యత తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ పి.కిరణ్‌కుమార్ సూచించారు. మండలంలోని సింధువాడ గ్రామ సచివాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఎరువుల పంపిణీ విధానం గురించి పలు రకాల సూచనలు చేశారు. ఎరువుల పంపిణీ సమయంలో ఎటువంటి వివాదాలకు తావులేకుండా చూడాలన్నారు. పూర్తిస్థాయి ధ్రువపత్రాలు తీసుకున్న తరువాతే పంపిణీ చేయాలన్నారు. వెలుగు ఏపీఎం గోవిందరాజులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి



నరసన్నపేట: రికార్డులను పరిశీలిస్తున్న డీవీఈఓ సురేష్‌కుమార్

నరసన్నపేట/సారవకోట: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు పెరగాలని, అధ్యాపకులు మరింత బాధ్యతగా పనిచేయాలని డీవీఈఓ సురేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పోటీ పరీక్షల మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నరసన్నపేట, సారవకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆర్ఐఓ పి.దుర్గారావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. అధ్యాపకుల టీచింగ్ డైరీని, టీచింగ్ నోట్స్‌ను, ఇతర రికార్డులను తనిఖీ చేశారు. సెంట్రల్ మార్క్ రిజిస్టర్, సెంట్రల్ అటెండెన్స్ రిజిస్టర్, విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. ప్రిన్సిపాళ్లు పవన్, సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.

నీట మునిగిన వరి పంట పరిశీలన

పాతపట్నం: ఇటీవల భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట నీటమునిగింది. పాతపట్నం నీలకంఠేశ్వర ఆలయం వెనుక ఉన్న వరి పొలాలను రైతులతో కలిసి టెక్కలి ఏడీఏ జగన్మోహనరావు, వ్యవసాయ శాస్త్రవేత్త మధు కుమార్, ఏఓ పి.కిరణ్‌వాణి మంగళవారం పరిశీలించారు. శాస్త్రవేత్త మధు కుమార్ మాట్లాడుతూ.. వర్షం తగ్గడంతో నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వరి పంట పిలక దశలో ఉందని, నీటిని పూర్తిగా తీసివేయాలన్నారు. ఎకరాకు 20 కేజీల యూరియా, 10 కేజీల పొటాష్ వేసుకోవాలన్నారు. నీటిని తీయలేని పరిస్థితి ఉంటే 20 గ్రాముల యూరియా, 20 గ్రాముల పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఏఈఓ భారతి, వీపీఏలు, రైతులు పాల్గొన్నారు.



ఆమదాలవలస: తహసీల్దార్ రాంబాబుకు వినతిపత్రం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస సమన్వయకర్త చింతాడ రవికుమార్, నాయకులు



నరసన్నపేట: యూరియా బ్యాగ్ భుజంపైకి ఎత్తి నిరసన తెలియజేస్తున్న జలుమూరు ఎంపీపీ వాన గోపి, నాయకులు

అడుగడుగునా అడ్డంకులు

అన్నదాత పోరు యాత్రకు అడుగడుగునా కూటమి ప్రభుత్వం అడ్డంకులు సృష్టించింది. వైఎస్సార్‌సీపీ అధిష్టానం పిలుపుమేరకు డివిజన్, మండల కేంద్రాల్లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులను ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేశారు. పలుచోట్ల నాయకులు, పోలీసులకు వాగ్వాదం చోటుచేసుకుంది. కొంతమంది నాయకులు, కార్యకర్తలు, రైతులు పోలీసు వలయాన్ని తప్పించుకుని రోడ్డుపైకి వచ్చి ర్యాలీలు చేపట్టారు. యూరియా, ఎరువుల సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా అన్నదాతలకు అండగా ఉంటామని నాయకులు హామీ ఇచ్చారు. వెంటనే రైతులందరికీ యూరియా, ఎరువులు అందజేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

- సాక్షి నెట్‌వర్క్

- అన్నదాత పోరుపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం
- వైఎస్సార్‌సీపీ నాయకుల గృహనిర్బంధం
- రైతుల పక్షాన నిలడిన వైఎస్సార్‌సీపీ నేతలు
- యూరియా అందించాలని అధికారులకు వినతుల అందజేత



ఆమదాలవలస: వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్‌ను అడ్డుకుంటున్న పోలీసులు



పోలాకి: మబగాంలో పోలీసులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్, పార్లమెంటరీ పరిశీలకుడు కుంభా రవిబాబు



నరసన్నపేట: ర్యాలీగా తరలివస్తున్న పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, నాయకులు



పోలాకి: మబగాంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్‌ను అడ్డుకుంటున్న పోలీసులు



ఆమదాలవలస: పట్టణంలోని స్వగృహం వద్ద మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను అడ్డుకుంటున్న పోలీసులు



కొత్తూరు: మెట్టూరు వద్ద వైఎస్సార్‌సీపీ నాయకుల బైక్ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



నరసన్నపేట: పార్టీ కార్యకర్తలను కాలేజీ కూడలి వద్ద నిలువరించేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులు



నరసన్నపేట: కాలేజీ కూడలి వద్ద మెయిన్ రోడ్డుపై బైఠాయించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు



పాతపట్నం: పాతపట్నంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్‌ను నిర్బంధించిన పోలీసులు



నరసన్నపేట: తహసీల్దార్‌కు వినిపత్రం అందజేస్తున్న పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, నాయకులు



ఆమదాలవలస: గృహ నిర్బంధంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు



హిరమండలం: హౌస్ అరెస్టులో హిరమండలం పార్టీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ



హిరమండలం: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వంగపల్లి చిన్నారావును గృహనిర్బంధం చేసిన పోలీసులు



బూర్జ: వైకుంఠపురం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు



మెళియాపుట్టి: గృహ నిర్బంధంలో ఉన్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బైపోతు ఉదయ్‌కుమార్



మెళియాపుట్టి: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోలాకి జయమునిరావును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



ఆమదాలవలస: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్‌కుమార్‌ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



పాతపట్నం: పాతపట్నంలో పార్టీ ఐటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎనుగుతల సూర్యంను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



నరసన్నపేట: అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న పార్టీ శ్రేణులు



సారవకోట: ధర్నాకు వెళ్లకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు, రైతులను అడ్డుకున్న పోలీసులు



జలుమూరు: నరసన్నపేటలో నిర్వహించిన ర్యాలీ కోసం చల్లవానిపేట నుంచి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ నాయకులు



జలుమూరు: నరసన్నపేట నిర్వహించిన ర్యాలీలో జలుమూరు మండల నాయకులు, రైతులు

ఎరువులు పక్కదోవపడితే చర్యలు

పాతపట్నం: ఎరువులు పంపిణీ సక్రమంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మండలంలోని బూరగాం గ్రామ సచివాలయం వద్ద మంగళవారం రైతులతో మాట్లాడారు. రైతులకు ఎరువులు ఇవ్వకుండా పక్కదోవపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా, ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన ఉండాలన్నారు. సచివాలయం పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో సాగు భూములకు మాత్రమే ఎరువులు అందించడం జరుగుతుందన్నారు. రైతు సేవా కేంద్రంతోపాటు ప్రైవేట్ ఏజెన్సీల వద్ద ఉన్న ఎరువులు కూడా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెక్కలి ఏడీ జగన్మోహనరావు, వ్యవసాయ శాస్త్రవేత్త మధుకుమార్, ఏడీ కరుణాకరరావు, తహసీల్దార్ ప్రసాదరావు, ఎంపీడీఓ చంద్రకుమారి, ఏఓ కిరణ్ వాణి, ఏఈఓ భారతి పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

వేడుకగా గ్రామదేవత పండగ



అమ్మవారి ఘటానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆకట్టుకున్న బిందెల డ్యాన్స్

ఆమదాలవలస: మండలంలోని చిట్టివలస గ్రామంలో గ్రామదేవత పురటాలపోలమ్మ అమ్మవారి పండగ మంగళవారం వేడుకగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ గుజ్జల లక్ష్మణరావు ఆధ్వర్యంలో పోలమ్మ దాసురాలు ఇంటి వద్ద తొలిత ఘటాన్ని పూజించారు. అనంతరం గ్రామమంతా ఘటాన్ని పూజిస్తూ ఇంటింటికీ తిప్పారు. ఘటాన్ని అమ్మవారి ఆలయానికి తీసువెళ్లి మొక్కలు తీర్చుకున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బిందెల డాన్స్, పులి వేషాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలి



ఆమదాలవలస: తమ్మినేని సీతారాంను కలిసిన దుంపల లక్ష్మణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆమదాలవలస/పాతపట్నం: మాజీ స్పీకర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు తమ్మినేని సీతారాంను ఆమదాలవలసలోని ఆయన నివాసం వద్ద, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతిని పాతపట్నంలోని ఆమె నివాసం వద్ద పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుంపల లక్ష్మణరావు(పార్లమెంట్) మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అధిష్టానం ఇటీవల దుంపల లక్ష్మణరావు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, పాలస, ఇచ్ఛాపురం నియోజవర్గాలకు ఇన్‌చార్జిగా నియమించింది. లక్షణరావును తమ్మినేని, రెడ్డి శాంతి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తమ్మినేని, రెడ్డి శాంతి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. అధిష్టానం అప్పగించిన పనులను బాధ్యతతో చేయాలన్నారు. అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె. వి.జి సత్యనారాయణ, వాలంటీర్ వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పైడి రాజాప్రతాప్, పొందూరు, కొత్తూరు, పాతపట్నం మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాతపట్నం: లక్ష్మణరావును అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి